తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

03 జూన్2024

సంపుటి : 01

సంచిక : 366

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


# బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు

- ప్రేమను పంచడమే తప్పు..పెత్తనాన్ని సహించదు
- తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం
- పాలకులకు, ప్రజలకు మధ్య అడ్డుగోడలను బద్దలు కొట్టాం
- యువత ఆకాంక్షల మేరకు టిఎస్ స్థానంలో టిజిని తీసుకుని వచ్చాం
- మెగా డిఎస్సీ, ఉద్యోగా కల్పన సాకారం చేస్తున్నాం
- మద్దతు ధరలకు సకలంలో ధాన్యం కొంటున్నాం
- మూడు జోన్లుగా తెలంగాణ అభివృద్ధికి కృషి
- తెలంగాణ ఇచ్చిన మన్మోహన్, సోనియాలకు కృతజ్ఞతలు
- అందెశ్రీ జయజయహే తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆవిష్కరణ
- పరేడ్ మైదానంలో జెండా ఆవిష్కరించి ప్రసంగించిన సిఎం రేవంత్ రెడ్డి




**తరంగాలు హైదరాబాద్,**

తెలంగాణ జీవనశైలి స్వేచ్ఛ అని.. ఇక్కడి ప్రజలు బానిసత్వాన్ని భరించరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రేమను పంచడం, పెత్తనాన్ని ప్రశ్నించడం రాష్ట్ర ప్రజల తత్వమని చెప్పారు. సంక్షేమం ముసుగులో చెరబట్టాలని చూస్తే ఇక్కడి సమాజం సహించదన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడారు. జాతీయ జెండా ఆవిష్కరించి, పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య ఉన్న అడ్డుగోడలు బద్దలు కొట్టామని వివరించారు. ఇందిరా పార్కులో ధర్నాలకు -మిగతా 2 లో



## అమరవీరుల కలలను నెరవేర్చాలి

-ఇచ్చిన హామీలను అమలు చేస్తాం


-శుభాకాంక్షలు తెలిపిన సోనియా గాంధీ

న్యూఢిల్లీ,

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంపై సోనియా వీడియో సందేశం ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. తెలంగాణ -మిగతా 2 లో

## అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం

- ఎన్నికల్లో గెలుపోటములు సహజం
- అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం
- బస్సు యాత్రతో ప్రజల్లో మళ్లీ కదలిక వచ్చింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే 105 సీట్లు వస్తాయి
- ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి వారి వల్లనే తెలంగాణ ఉద్యమం
- ఎదరో పోరాటంలో ముందుకు దూకారు..నాటి పరిస్థితులే పురిగొల్పాయి
- తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



**తరంగాలు హైదరాబాద్,**

ఎన్నికల్లో గెలుపోటములు సహజమని.. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పని చేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది -మిగతా 2 లో

## బెయిల్ జీవితాన్ని వృధా చేయలేదు

- జైలుకు వెళ్లే ముందు కేజ్రీవాల్ ప్రకటన



**తరంగాలు -న్యూఢిల్లీ,**

బెయిల్‌పై ఉన్న తాను ఈ 21 రోజుల్లో ఒక్క నిమిషాన్ని కూడా వృధా చేయ లేదని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. ఈ ఎన్నికల వేళ అన్ని పార్టీల తరపున తాను ప్రచారం చేశానని చెప్పారు. ఈ ప్రచారంలో దేశాన్ని రక్షించాలని ప్రజలకు సూచించానన్నారు. ముందు దేశం ముఖ్యమని..-మిగతా 2 లో

## ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదు






- అన్ని పార్టీలు..ప్రజల పోరాటంతో సాకారం
- బిజెపి కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చింది
- ఆవిర్భావ దినోత్సవంలో ఎంపి లక్ష్మణ్

**తరంగాలు-హైదరాబాద్,**

తొలిదశ తెలంగాణ ఉద్యమంలో 369 మంది ప్రాణాలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకుందని భాజపా రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి భాజపా మద్దతు తెలిపి పోరాటం చేసిందన్నారు. ఏ ఒక్కరితోనే తెలంగాణ ఏర్పాడలేదన్నారు. అన్ని పార్టీలు, ప్రజలు ముందుండి కొట్లాడితేనే తెలంగాణ వచ్చిందన్నారు. -మిగతా 2 లో



## ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి

-మూడురోజుల ముందే ముద్దాడిన రుతుపవనం

-మరో మూడ్రోజుల్లో తెలుగు రాష్ట్రాల్లో విస్తరణ

విశాఖపట్నం,

ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ, నెల్లూరు జిల్లాల్లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. రానున్న మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ -మిగతా 2 లో



## ఫలితాల తరవాత బిఆర్ఎస్ ఖాళీ

- ఆ పార్టీలో ఒక్కరు కూడా మిగలరు
- మంత్రి పదవి రాకనే కెసిఆర్ తెలంగాణ ఉద్యమం
- సోనియాను పొగిడిని నోటితోనే తిడుతున్నారు
- ఫోన్‌ట్యాపింగ్‌లో ప్రభాకర్ రావు కీలకం
- ఆయన రాకుండా అడ్డుకుంటున్న కెసిఆర్
- హరీష్ రావును అమెరికా పంపి ఆపించిన కెసిఆర్
- మంత్రి కోమటిరెడ్డి సంచనల విషయాలు వెల్లడి

**తరంగాలు హైదరాబాద్,**

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు తర్వాత భారాసలో ఎవరూ ఉండరని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారాస అధినేత కేసీఆర్‌కు -మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

## బెయిల్ జీవితాన్ని వృధా చేయలేదు

(మొదటి తరువాయి)

ఆ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ అని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. తీహార్ జైల్లో లొంగిపోయే ముందు కేజీవ్రాల్ ఆమ్ ఆద్మీ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణుతో సమావేశమయ్యారు.
ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి కేజీవ్రాల్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ పూర్తిగా ఫలవంతమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టుకు కేజీవ్రాల్ ధన్యవాదాలు తెలిపారు. ఇది మరిచి పోలేని అనుభూతి అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తనకు వ్యతిరేకంగా ఒక్క ఆధారాన్ని చూపించలేక పోయారన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమని చెప్పారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ పూర్తి మెజార్టీ సాధిస్తుందనే.. ఏ ఆధారం లేకుండా తనను జైల్లో పెట్టారని కేజీవ్రాల్ ఆరోపించారు. తనను జైలులో పెట్టడం ద్వారా. దేశంలో ఎవరినైనా జైలుకు పంపుతామనే సందేశాన్ని ఈ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినట్లు అయిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది నియంత పాలనకు నిదర్శనమని కేజీవ్రాల్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కేజీవ్రాల్ భార్య సునీత, పార్టీ నాయకులు, ఢిల్లీ మంత్రులు అతిశీ, కైలాశ్ గెహ్లాట్, సౌరభ్ భరద్వాజ్, రాజ్యసభ ఎంపీలు సంజయ్ సింగ్, సందీప్ పాథక్‌తోపాటు దుర్గేశ్ పాథక్, రాకీ బిర్లా, రీనా గుప్తా తదితరులు పాల్గొన్నారు. మరోవైపు తీహాడ్ జైలుకు బయలుదేరే ముందు తన తల్లిదండ్రుల కాళ్లకు నమస్కరించి వారి నుంచి కేజీవ్రాల్ ఆశీర్వాదం తీసుకున్నారు.

## అమరవీరుల కలలను నెరవేర్చాలి

(మొదటి తరువాయి)

అమరులకు శ్రద్ధాంజలి ఘటించిన సోనియా.. ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ ఏర్పాటు చేశామన్నారు. పదేళ్లలో తెలంగాణ ప్రజలు నన్ను ఎంతో గౌరవించారని.. ప్రజల కల నెరవేర్చే బాధ్యత తమపై ఉందన్నారు. అమరవీరుల కలలను నెరవేర్చాలి.. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను.. రేవంత్ సర్కార్ అమలు చేస్తుందని ఆశిస్తున్నా అంటూ .. సోనియా వీడియో సందేశంలో పేర్కొన్నారు

## ఆంధ్రప్రదేశ్‌ను తాకిన నైరుతి

(మొదటి తరువాయి)

రాష్ట్రాల్లో రుతుపవనాలు విస్తరించను న్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అనుకున్న సమయం కన్నా మూడు రోజులు ముందే రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అక్కడక్కడ చెదురు ముదురుగా ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పొడి వాతావరణం ఉన్నచోట మాత్రం కొంత ఉక్కపోత ఉండే అవకాశం ఉందన్నారు. ఈ ఏడాది మొదటి మంచి వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారిని సునంద పేర్కొన్నారు. ఈసారి సకాలంలో దేశమంతా రుతు పవనాలు విస్తరించి భారీ వర్షాలు నమోదు కానున్నాయి. రెమాల్ తుపాను కూడా బంగ్లాదేశ్ వైపు మరలిపోవడంతో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. నైరుతి రుతు పవనాలు త్వరగా రాష్ట్రంలోకి ప్రవేశించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సారి త్వరగా తెలుగు రాష్ట్రాల్లో రుతు పవనాలు కదులుతుండటంతో రైతులు విత్తనాలు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గత ఏడాది సరైన వర్షాలు లేక అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈసారి జూన్ నెల సాధారణ వర్షపాతాన్ని మించి వర్షాలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. కేవలం జూన్ నెల ఒక్కటే కాకుండా సెప్టెంబర్ వరకూ సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవుతుందని అంచనా వేశారు. ఈశాన్య భారతదేశంలో మాత్రం సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. దక్షిణాదిన సాధారణం కంటే అధిక వర్షపాతం ఉంటుంది. జూన్-సెప్టెంబర్ అధిక వర్షపాతం నమోదు కావచ్చని తెలుస్తోంది. మరోవైపు రాష్ట్రంలో గత మూడు రోజులుగా తీవ్రమైన ఎండ, వేడి గాలులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో 50 డిగ్రీలు దాటి అధిక ఉష్ణోగ్రత నమోదవుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. నైరుతి రుతు పవనాలు త్వరగా తెలుగు రాష్ట్రాల్లో ప్రవేశిస్తుండటంతో ఎండ, వేడిగాలుల నుంచి ఉపశమనం లభించినట్లు అవుతుందని ప్రజలు భావిస్తున్నారు.

## ఏ ఒక్కరి వల్లనో తెలంగాణ రాలేదు

(మొదటి తరువాయి)

తెలంగాణ ఏర్పాటుకు బిజెపి బేషరతుగా మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర బిల్లుకు మద్దతు ఇస్తామని అప్పట్లో రాజ్‌నాథ్ సింగ్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ పార్లమెంటు ఉభయ సభల్లో తెలంగాణ కోసం గళమెత్తారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రను వక్రీకరిస్తున్నారు. 1200 మంది బలిదానాల మీద తెలంగాణ ఏర్పడింది. ఉద్యమ సమయంలో సోనియా గాంధీని రేవంత్ రెడ్డి బలిదేవత అన్నారు. ముఖ్యమంత్రి అయ్యాక బలిదేవతను ఎలా ఆరాధిస్తున్నారు? కేసీఆర్ ప్రభుత్వం కవులు, కళాకారులు, ఉద్యమకారులను విస్మరించింది. రేవంత్ రెడ్డి రాజకీయ వివాదాలు సృష్టించి కాలం గడుపుతున్నారు. తెలంగాణ చిన్నమ్మ సుష్మా స్వరాజ్‌ను విస్మరిస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సోనియా గాంధీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి చెప్పడం సరికాదన్నారు. సకల జనులు పోరాటం చేసి సాధించుకున్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అమలు చేయకపోవడం వల్లే కేసీఆర్‌ను గద్దె దించారు. ఆయన రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం సీబీఐకి ఎందుకు అప్పగించడం లేదని లక్ష్మణ్ ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడి పదేళ్లయినా నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని భాజపా ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో ఒక ప్రకటన విడుదల చేశారు. భారాస బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందన్నారు. అవినీతితో రాజ్యమేలుతూ తెలంగాణను ఆ పార్టీ పెద్దలకు ఏటీఎంగా మార్చారని ఆరోపించారు. 6 గ్యారంటీలు సహా ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని తెలిపారు. ఏ వర్గం ప్రజలను కదిలించినా అశాంతి, ఆగ్రహమే కనిపిస్తోందని చెప్పారు. ఉద్యమ ఆకాంక్షల అమలుకు మరో పోరుకు భాజపా సిద్ధమని బండి సంజయ్ తెలిపారు.

## బానిసత్వాన్ని తెలంగాణ సమాజం అంగీకరించదు




(మొదటి తరువాయి)

అనుమతినిచ్చినట్లు చెప్పారు. ప్రతిపక్షానికి గౌరవం ఇచ్చామన్నారు. తెలంగాణ అస్థిత్వానికి, ఆత్మగౌరవానికి పట్టాభిషేకం జరిగి పదేళ్లు అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన అమరులకు నివాళులు అర్పించారు. ఆరు దశాబ్దాల కలను నెరవేర్చిన ఆ నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు.బానిసత్వాన్ని తెలంగాణ భరించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ యువత కోరుకున్నట్టుగా టీఎస్ స్థానంలో టీజీ ఏర్పాటు చేశామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారం చేపట్టే సమయానికి రాష్ట్రం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్ గుర్తుచేశారు. రాష్ట సంపద పెంచడం, ఆర్థిక పునరుజ్జీవనం సాధించడం కోసం కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కంకణబద్ధులై పనిచేస్తున్నామని వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. హైదరాబాద్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ వరకు అర్బన్ తెలంగాణగా ఉంటుందని వివరించారు. ఔటర్ రింగ్ రోడ్ నుంచి రీజనల్ రింగ్ రోడ్ వరకు సబర్బన్ తెలంగాణ అని.. రీజనల్ రింగ్ రోడ్ నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గల ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా పరిగణిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని సీఎం ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'ను సీఎం రేవంత్ విడుదల చేశారు. తెలంగాణ డ్రీమ్- 2050 మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నామని చెప్పారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా రాష్ట్ర గీతం లేదు. అందెశ్రీ రాసిన 'జయ జయహే తెలంగాణ' రాష్ట్ర గీతంగా ఉండాలని అనుకున్నాం. ఇప్పుడు రాష్ట్ర గీతంగా అధికారికంగా ప్రకటిస్తున్నాం. జాతి చరిత్రకు అద్దంపట్టేదే రాష్ట్ర చిహ్నం. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది అందులోనే. సూచనలకు అనుగుణంగా నూతన చిహ్నాన్ని రూపొందిస్తున్నాం. ప్రజల ఆకాంక్షల మేరకు టీఎస్‌ను.. టీజీగా మార్చాం. సగటు గ్రామీణ మహిళా రూపమే తెలంగాణ తల్లి రూపంగా ఉండాలని రేవంత్ అన్నారు. తెలంగాణను 3 జోన్లుగా విభజన చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని తెలిపారు.

## అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకోసం పనిచేస్తాం




(మొదటి తరువాయి)

వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మనకు మనమే కాదని.. ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పుకోవాలని అన్నారు. కొన్ని క్షణాలు చాలా గొప్పగా ఉంటాయన.. కొన్ని క్షణాలు బాధగా ఉంటాయని చెప్పారు. అవి ఊహించుకుంటే ఇప్పుడు కూడా దుఃఖం వచ్చేలా ఉందని పేర్కొన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆజన్మ తెలంగాణ వాది అని.. ఈ సమయంలో ఆయన్ను స్మరించుకోకుండా ఉండలేమని అన్నారు. 25 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానం ఈ గులాబీ జెండాది అని కేసీఆర్ అన్నారు. 'బీఆర్ఎస్ మహావృక్షం. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాక కొంత నైరాశ్యంలో ఉన్నాం. ఆ తర్వాత నేను బస్సు యాత్ర మొదలు పెట్టగానే మళ్లీ అదే గర్జన కనిపించింది. మోకాళ్ల ఎత్తు కూడా లేనోళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ఖతం అయితది అంటున్నారు. వందకు వంద శాతం మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. రైతు బంధు ఊరికనే ఇవ్వలేదు. స్థిరీకరణ కోసం ఇచ్చాం. చేప పిల్లలు, గొర్రెలు ఇస్తుంటే కూడా అవమానించారు. బీఆర్ఎస్ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేశాం. ఎన్ని చేసినా కొంత విష గాలి వస్తుంది. ఆ గాలికి జనం కొంత అటు వైపు మొగ్గుచూపారు. గులాబీ జెండా పుట్టిందే తెలంగాణ రక్షణ కోసం. ప్రజలు ఏ పాత్ర ఇస్తే ఆ పాత్రలో పని చేయాలి. కరెంట్ విషయంలో ప్రభుత్వం తీరు బాధాకరం. రైతులకు విత్తనాలు గత పదేళ్లలో సక్రమంగా ఇచ్చాం. మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ హయాంలో లైన్లో నిల్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ కు 105 అసెంబ్లీ సీట్లు వస్తాయ్. మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ గెలిచాం. నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్ రెడ్డి విజయం ఖరారైంది. లోక్ సభ ఎన్నికల్లో ఎన్ని సీట్లు వచ్చినా ఇబ్బంది లేదు. నూతన ఉద్యమ పంథా అవివాహకరించాల్సిన అవసరం ఉంది. తెలంగాణ ప్రజల పరిరక్షణెళి ధ్యేయంగా పనిచేద్దాం.' అని కేసీఆర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. '1999లో అంతకు ముందు కాలంలో తెలంగాణ అనుభవించిన బాధ ఊహించుకుంటే ఇప్పుడు దుఃఖం వచ్చే పరిస్థితి ఉంది. యావత్ తెలంగాణ కరువులు, వలసలు, కరెంట్ కోతలు, ఆత్మహత్యలు, చేనేత కార్మికుల ఆకలి చావులకు నెలవుగా ఉండేది. సరైన వ్యూహం లేకపోవడం వల్లే 1969 ఉద్యమం విఫలమైంది. 2001లో కాదు. 1999లోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఉద్యమ రూపాలు గుర్తు చేసుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుంది.' అని కెసిఆర్ పేర్కొన్నారు. మన భాష మాట్లాడుతుంటే నవ్వుతారో ఏమో అనుకునే స్థాయి ఆనాడు ఉండేదని కేసీఆర్ అన్నారు. గతంలో తెలంగాణ అనే పదాన్ని పలకవద్దని అప్పటి స్పీకర్ అసెంబ్లీలో అన్నారని.. ఇక్కడి భాష స్వచ్ఛమైన తెలుగు కాదని కొందర హేళన చేశారని గుర్తు చేశారు. 'వలసలు పోతుంటే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులు కనీసం ఆపలేదు. స్ట్రీట్ ఫైట్ కాదు స్టేట్ ౣ÷ట్ అయితే చేస్తా అని వచ్చా. మళ్లీ ఉద్యమం నేను మొదలుపెట్టాను. అనేక పోరాటాల తర్వాత ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నాం. పాతాళంలో ఉన్న తెలంగాణను పైకి తీసుకొచ్చాం. పాటతోనే మొత్తం తెలంగాణ చరిత్ర తెలిసేది. చరణంలోనే మొత్తం తెలవాలి. అందుకే తెలంగాణ పాటతో పుట్టింది.' అని అన్నారు.

## ఫలితాల తరవాత బిఆర్ఎస్ ఖాళీ

(మొదటి తరువాయి)

తెలంగాణ ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. మంత్రి పదవి రాలేదనే కారణంతోనే అప్పట్లో తెలంగాణ ఉద్యమం చేపట్టారని, అమాయకులను రెచ్చగొట్టారని విమర్శించారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో భోజనం చేయాలంటే రూ.లక్ష వసూలు చేసేవారని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రజలంతా సోనియాగాంధీకి రుణపడి ఉండాలని చెప్పిన కేసీఆర్.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లి ఆమె కాళ్లు మొక్కారని గుర్తు చేశారు. ' అధికారంలోకి వచ్చాక కేసీఆర్.. చేపలు, గొర్రెల పంపిణీ పేరిట రూ.వేల కోట్లు తిన్నారు. ప్రపంచంలో వింత అని చెప్పిన మేడిగడ్డ మూడేళ్లలో కూలిపోయింది. మేడిగడ్డకు మరమ్మతులు చేసినా గ్యారంటీలేదని ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చింది. భారాస చేసిన రైతు రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. వందల ఎకరాలు ఉన్నవారికి కూడా రైతుబంధు వేశారు. 70 వేల మంది టీచర్లు రిటైర్ అయినా డీఎస్సీ నిర్వహించలేదు‘ అని కోమటిరెడ్డి విమర్శించారు. కానీ తాము అలా కాకుండా పంద్రాగస్టుకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని పునరుద్ఘాటించారు. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిబయటపెట్టారు. ఈ కేసు విషయంలో అన్ని విషయాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో మాజీ మంత్రి హరీష్‌రావు దొంగచాటుగా గత సీఎండీ ప్రభాకర్ రావును అమెరికా వెళ్లి కలిసి వచ్చారని ఆరోపించారు. మే 26న ఎమిరేట్స్ విమానంలో హరీష్‌రావును కేసీఆర్ అమెరికా పంపారని విమర్శించారు. గత సీఎండీ ప్రభాకర్‌కి ఎప్పుడు ఫోన్ చేసినా హాస్పిటల్లో ఉన్నానని చెప్పేవాడన్నారు. అసెంబ్లీకి వచ్చే మొహం కేసీఆర్‌కి లేదన్నారు. అమెరికా వెళ్లి ప్రభాకర్ రావును కలవలేదని ప్రమాణం చేయడానికి హరీష్ సిద్ధమా అని సవాల్ విసిరారు. ఎవరికి చెప్పకుండా అమెరికా వెళ్లాల్సిన అవసరం హరీష్‌రావుకి ఏమొచ్చిందని నిలదీశారు. ఎన్ని రోజులైనా కేసీఆర్‌ని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. ప్రభాకర్ రావును వెంటనే వచ్చి పోలీసులకు లొంగిపోవాలని కేసీఆర్ చెప్పాలన్నారు. కేసీఆర్ కూడా తన తప్పు ఒప్పుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ఉపాధ్యక్షులుగా బత్తిని వరుణ్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడుగా బత్తిని వరుణ్ గౌడ్ ఎన్నికయారు. ఈ మేరకు యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్,జాతీయ ఇన్చార్జి కృష్ణ అలవేరు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,రాష్ట్ర ఇంచార్జి సురభి ద్వివేది ఆదివారం గాంధీభవన్లో ప్రకటనలో తెలిపారు 2024 పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం అలాగే యూత్ కాంగ్రెస్కు చేసిన సేవలకు గాను గుర్తించి నాకు ఈ పదవి ఇవ్వడం జరిగింది నా ఎన్నికకు సహకరించిన భువనగిరి,శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్,రాష్ట్ర కార్యదర్శి సుధాకర్,జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ కి ప్రత్యేక,ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

-జెండాను ఆవిష్కరణ చేసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు





**పినపాక /తరంగాలు**

పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వివేకానంద ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి, సిపిఎం నాయకులు సత్రపల్లి సాంబశివరావు పాల్గొన్నారు. సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నిట్టా వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. వారిని స్మృతిస్తూ జోహార్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం దశాబ్దాలుగా 1969 నుండి 2014వరకు వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు కొంపల్లి సంతోష్, ప్రధాన కార్యదర్శి తోకల శంకర్, సహాయ కార్యదర్శి కొంపెల్లి నాగేష్, గౌరవ సలహాదారులు బోడ లక్ష్మణ్ రావు, సభ్యులు కన్నే రమేష్, గుమాస్ లక్ష్మణ్, సిపిఎం మణుగూరు నాయకులు సత్రపల్లి సాంబశివరావు మొదలైన వారు పాల్గొన్నారు.

## బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో
# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా నల్గొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని లలిత కలెక్షన్ దగ్గర తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించి,జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర అవతరణకు సహకరించిన అప్పటి ఎన్డీఏ ప్రతిపక్ష నాయకురాలు సుష్మా స్వరాజ్ ని అమర వీరులను స్మరించుకుని వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ,సీనియర్ నాయకులు షీలోజు శ్రీరాములు, కనతాల అశోక్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గంగదారి దయాకర్,కోశాదికారి అప్పిషెట్టి,సంతోష్,మండల కార్యదర్శి మైసొల్ల మచ్చగిరి,బీ జే వై ఎం మండల అధ్యక్షులు మంధాడి రంజిత్ రెడ్డి, బీ జే వై ఎం అసెంబ్లీ కన్వీనర్ బంగమట్ల మహేశ్,బీ జే వై ఎం జిల్లా నాయకులు దంతూరి అరుణ్,ఓబీసీ మోర్చా మండల నాయకులు పాతకోట నరేష్,పిట్టల రాజు,మాటూరి శివ,నాగేల్లి పాండు,ఎల్లంకి మురళి,ఎర్రబోలు జంగయ్య,బర్ల మల్లేశం,రాపోలు ఆంజనేయులు, విఘ్నేష్,కీర్తి వెంకటేశం,అనిల్ రెడ్డి, రేగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో మహానుభావులు ఆత్మత్యాగం,బలిదానాలు చేశారని వారి త్యాగఫలమే,సబండ వర్గాల ఉద్యమ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా వారుగుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఈతాప రాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా
# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో తెలంగాణ,ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు మారగొని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్,ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేక బలిదానాల తోటి త్యాగాల తోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని కానీ గత ప్రభుత్వం ఉద్యమకారులను అమరులను గుర్తించలేదని ప్రస్తుత ప్రభుత్వంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్,తుర్కపల్లి ఎంపీటీసీ,తుమ్మల వెంకట్ రెడ్డి,శీలం స్వామి,బత్తిని రవి ఉద్యమకారుల ఫోరం నాయకులు మల్లం వెంకటేశం,జోగు అంజయ్య చౌటుప్పల్ మండల అధ్యక్షులు గట్టు సుధాకర్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల శంకర్ మంటి రమేష్ మంటి లింగయ్య మంటి శంకర్ శ్రీనివాసచారి కదిరేని స్వామి,పబ్బు,స్వామి,కే బాబు,ఈతప మల్లేశం,బల్గూరి నరేష్ రెడ్డి,అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సమయంలో అర్ధనగ్నప్రదర్శన



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో తెలంగాణ రాష్ట్రం కోసం ఉదృతంగా ఉద్యమం జరుగుతున్న సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆర్ధ నగ్న ప్రదర్శనలో పాల్గొన్న ఆఖిలపక్ష నాయకులు.

## 42 వ డివిజన్ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ, దశాబ్ది వేడుకలు

**తరంగాలు/ వరంగల్ జిల్లా ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని 42 వ డివిజన్ నెహ్రూసెంటర్ బొడ్రాయి దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ పతాకానికి గౌరవవందనాలు చేసి, దశాబ్ది ఉత్సవాలను ప్రారంభించడం జరిగినది, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలుగు సా%శీ%బేషం 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన - పూర్ణ చందర్,మాజీ కార్పొరేటర్ కేడల పద్మ - జనార్ధన్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో -ఆర్డినేటర్ సోమ లక్ష్మి , దామరకొండ కరుణాకర్, బొల్ల ప్రవీణ్, కర్ర కుమార్, అనుమాండ్ల రమేష్, పోశాల మల్లికార్జున్, బత్తిని వీరభద్రయ్య ,నగేష్ , విలాసాగరం శ్రీనివాస్, జింక కుమార్, కంచ మల్లయ్య ,శివకుమార్ , మునుకుంట్ల విజయ,కందగట్ల హరిత, కానుగంటి పద్మ, బొల్లికొండ విజయ, చీట్ల హేమలత, భకీ స్వరూప, లావణ్య,అరుణ,సుభద్ర,బజ్జూరి రేణుక,అంబటి రమ, ఇటుకాల అశోక్, బొలుగొడ్డు సారయ్య, పూసల కిరణ్ లతో పాటు ఈరోజు కార్యక్రమంలో 42 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగిందని వారు తెలిపారు.


## తాజ్ పూర్ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/భువనగిరి నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ మరియు మాజీ సర్పంచ్ ఓరిగంటి నాగయ్య ఓరిగంటి ఆంజనేయులు బొమ్మరపు బాలరాజ్ మాజీ ఉపసర్పంచ్ కోట సత్యనారాయణ తాజా మాజీ వార్డు సభ్యులు గంజి సందీప్ నేత పండగ సారిక కిరణ్ పల్లెపాటి బాలమణి రామస్వామి మరియు గ్రామ పెద్దలు కోట గోవర్ధన్ ఎస్ కే యాకూబ్ హైమద్ ఉడుత రాజు ర్యాకల నరసింహ వరిగంటి బాలయ్య గుల్లపల్లి కృష్ణ గుల్లపల్లి సుగుణాకర్ వరిగంటి విట్టల్ వరిగంటి ఊర్మిళ బింగి అరుణ యొక్క కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన కలెక్టర్ జడాంగే



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ హనుమంతుకే జెండాగే. ఈ కార్యక్రమంలో ముఖ్య అథితిగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటీ సందిప్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డిసిపి రాజేష్ చంద్ర, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ జిల్లా కలెక్టర్ హన్మంత్ కే జెండగే మీడియా సమావేశం



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పత్రికల వారితో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటుకు సంబంధించిన ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి అని అన్నారు. జూన్ 4వ తేదీన భువనగిరి ఆరోరా ఇంజనీరింగ్ కళాశాలలో లెక్కింపు జరుగనుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం అసెంబ్లీ పరిధిలో లెక్కింపు కోసం 20 టేబుళ్ళు,మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాలకు 18 టేబుళ్ళు, మిగతా నియోజకవర్గాలకు 14 టేబుల్స్ లో ఈవిఎమ్ కౌంటింగ్ ఉంటుందని ఒక్కో టేబుల్ కు ముగ్గురు అధికారులు ఉంటారు. పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్,ప్రత్యేక వోటర్ల ఓట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 14టేబుల్ల ద్వారా లెక్కిస్తారు. వీటి లెక్కింపు 14 మంది తహసీల్దార్ల పర్యవేక్షణలో జరుగుతుంది.మూడంచేల కట్టుదిట్టమైన భద్రత నడుమ లెక్కింపు జరుగుతుంది.డీసీపీ రాజేష్ చంద్రా ఐపీఎస్ మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రంలోకి ఎన్నికల సంఘం గుర్తించిన పాసులు ఉన్న వారికే అనుమతి ఉంటుంది. ప్రశాంత వాతావరణంలో లెక్కింపు జరిగేందుకు పోలీస్ శాఖ ద్వారా అన్నీ భద్రత ఏర్పాట్లు చేసామ కౌంటింగ్ హాలు పరిధి లో 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరిసర ప్రాంతాల్లో, జిల్లాలో అనుమతి లేనిదే ఎలాంటి సభలు కార్యకలాపాలు ర్యాలీలు చేపట్టారాదు.ఈసమావేశంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తరంగాలు ప్రతినిధి /ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం తెలంగాణ తల్లి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి తెలంగాణ అమరవీరులకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి,ఎంపిపి తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, జడ్పీటీసీ కోడిత్యాల నరెందర్ గుప్తా,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్,మాజీ ఎంపిటిసిలు కందడి అనంత రెడ్డి, కట్టేకోల హన్మంత్ గౌడ్, మండల నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, జన్నాయికోడే యుగెందర్, యువజన కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్యూఐ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.రి

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**తంగాలు ప్రతినిధి/ఆ;హ నిజ్పొజకజ్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో ఆదివారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ పంచాయతీ కార్యదర్శి వి రమేష్.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏఫ్ఏ ఎన్ రవిందర్ రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్, వేముల రాములమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం







**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయాశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించారు. రాజపేట తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దామోదర్ యాదవ్, మండల పరిషత్ లో ఎంపిపి గోపగాని బాలమణి గౌడ్ లు ,యాదగిరిగుట్టలో తెలుగుదేశం పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు



ఆమనగల్లులో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొన్న నాయకులు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ పథకాన్ని ఆవిష్కరించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎన్ శోభారాణి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకు నాయక్ , జెడ్పీటీసీలు బీరు మల్లయ్య ,కుడుదుల నగేష్ , భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల , ప్రజా ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మోదుగుకుంటలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదుగుకుంట గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మామిడి లలిత మోహన్ రెడ్డి, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధి హామీ మేట్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇప్పల్లలో మృతురాలు లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ( ఎం )మండలం కొరటికల్ గ్రామం మదిరే ఇప్పల్ల లో కాంగ్రెస్ పార్టీ వార్డ్ నెంబర్ నోముల శ్రీనివాసరెడ్డి తల్లి నోముల లక్ష్మమ్మ 95 స,,లు మృతి చెందినది. ఆమెకు కాంగ్రెస్ పార్టీ తరఫున మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి నర్సిరెడ్డి, ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం గౌడ్, కట్టెకోల హనుమంతు గౌడ్, కందటి దశరథ రెడ్డి, కందటి అనంతరెడ్డి, బొడిగె వెంకటయ్య గౌడ్, శ్రీరాముల ఋషి, పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, ఖమ్మంపాటి స్వామి, పెద్ది లక్ష్మయ్య, నల్ల ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తిరునగరు భార్గవ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** తెలంగాణఆవిర్భాదినోత్సవంసందర్భంగా పురపాలక సంఘ కార్యాలయ లోమిర్యాలగూడ మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని పేర్కొన్నారు అమరుల ఆశయాన్ని మనం మరవద్దని ఈ సందర్భంగా పేర్కొన్నారు

## తొర్రూరులో అంగరంగ వైభవంగా గంగాభవాని తెప్పోత్సవం.



**తరంగాలు న్యూస్ తొర్రూరు ...** ంయాదవుల కులదైవమైన గంగాభవాని తెప్పోత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం రోజున మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని యాదవులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యాదవుల కులపెద్ద బొమ్మనబోయిన వెంకన్న యాదవ్ మాట్లాడుతూ.. యాదవులు ఎంతో గొప్పగా నిర్వహించుకునే గంగాభవాని ఉత్సవాలు ఆదివారం నుండి మూడు రోజులు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివారం గంపల ప్రదక్షణ, సోమవారం అమ్మవారికి బోనాలు సమర్పించి ముద్రపోలు, యాటలు సమర్పించడం మరియు మంగళవారం చంద్రపట్నం, పొడుపు గొర్రె, కళ్యాణము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గంగాభవాని ఉత్సవాలలో యాదవ కుల బాంధవులు అందరూ తప్పక పాల్గొని గంగాభవాని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు బసనబోయిన ఐలయ్య, బొల్లు ఐలయ్య, వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, పుట్ట కొమురయ్య, సర్వి రాజేందర్, నాగరాజు, నరేష్, రాజు, అశోక్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలోతెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భాంగా ఆదివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన క్యాంప్ కార్యలయంలో జాతీయ జండా ఆవిష్కరించడం జరిగింది.అదేవిధంగా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ సంబరాలలో పాల్గొన్నారు.అనంతరం భువనగిరి పట్టణంలోనీ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పట్టణ నాయకులు ప్రభుత్వ అధికారులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం..



**తొర్రూరు/తరంగాలు**

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏ ఒక్కరి వల్ల రాలేదని,1200మంది అమరవీరుల బలిదానం,సబ్బండ వర్గాల వీరోచిత పోరాటం వల్ల సాద్యం అయిందని తెలిపారు.బీజేపి గల్లీ నుండి ఢిల్లీ వరుకూ ఒకే మాట ఒకే బాట గా నిలిచింది అని, సుష్మాస్వరాజ్ గారు పార్లమెంట్ లో ప్రతిపక్ష నేత గా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి పోరుబాట పట్టి పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందే వరకు పోరాటం చేయడం వల్ల తెలంగాణ స్వప్నం సాకారం అయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల సాక్షిగా యం ఎల్ ఏ బత్తుల లక్ష్మారెడ్డి ప్రకటన





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ ఆధ్వర్యంలో యంఎల్ఏ క్యాంప్ కార్యాలయం నందు ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది..అనంతరం అమరవీరుల స్థూపం నందు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించడం జరిగింది... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల స్థూపం సాక్షిగా మన మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రతీ ప్రభుత్వ హై స్కూల్స్ లోని స్లీపర్స్ కి ప్రతీ నేలా నాకు ప్రభుత్వం నుంచి వచ్చే వారి జీతం నుంచి వారికి కొంత రుసుము అందజేస్తానని అన్నారు.. అలాగే అతి త్వరలోనే మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గ్రామాలు, తండాలు పర్యటించి , గ్రామస్థులు, అధికారులతో పాటు సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి గత పది ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఎంటి అనే విషయంలో సమాచారం సేకరించి , గ్రామస్థులఓతో మాట్లాడి ప్రస్తుత సమస్యల గురించి తెలుసుకొని పరిష్కారం చేయడం జరుగుతుంది .. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని ప్రతీ వార్డు కూడా సాయంత్రం పర్యటించి వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమ పూర్తి ప్రణాళిక అతి త్వరలోనే ప్రకటిస్తాం అని అన్నారు.. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమ కారులను, అమరులైన అమరవీరులను చరిత్ర ఎప్పటికీ మరిచిపోకూడదు .. వారి అందరి త్యాగ ఫలితమే మన ఈ తెలంగాణ రాష్ట్రం అని అన్నారు.. అలాగే తెలంగాణ రాష్ట్రం ఏ ఒక్కరి కష్టమో పోరాటమే కాదు, కవులు, కళాకారులు, విద్యార్థులు, విద్యావంతులు, ఉద్యోగ, ఉద్యమ సంఘాలు ఇలా సకలజనుల కలిసి పోరాడి సాధించుకున్నది.. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ కూడా ప్రతిఒక్కరం కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు. బిఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరిపారు. నాలుగు కోట్ల ప్రజల ఉద్యమ గళం, అమరుల త్యాగ ఫలితం మరియు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం సాధన అయిందని తెలియచేశారు. తెలంగాణ ప్రదాత అయిన సోనియా గాంధీకి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదేళ్ల తర్వాత అందరి ఆశీస్సులుతో సంపూర్ణగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 5 గ్యారంటీలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ప్రభుత్వమని, రైతులకు కావాల్సిన అన్ని



సదుపాయాలు, ప్రభుత్వ ఫలాలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని తెలిపారు. యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు, పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించడానికి టీజీపీఎస్సీ ను ప్రక్షాళన చేశాం 70 రోజుల్లోనే 30 వేల మంది యువతకు ఎల్బీ స్టేడియంలోఉద్యోగ నియామక పత్రాలు అందించాం అని అన్నారు. మహిళా సాధికారత కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే మా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవత్ శంకర్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు ధనవత్ భాస్కర్ నాయక్,డీసీసీ ప్రధాన కార్యదర్శి కోమిరిశెట్టి నర్సిములు,సినియర్ నాయకులు ఏలుగల రాజయ్య, ఎలుగాలా వెంకటేష్, ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మోహన్ బాబు,వనజ హన్మంత్ రెడ్డి, మహిళా శాఖ అధ్యక్షురాలు ఐనాలా చైతన్య మహేందర్ రెడ్డి, జిల్లా మండల నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

### – ఎంపీపీ కందగట్ల కళావతి నరహ.....



**తరంగాలు /సంగెం**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆదివారం సంగెం మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి జెండా ఆవిష్కరించడం జరిగింది, ఈ సందర్భంగా ఎంపీపీ కందగట్ల కళావతిమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరుల త్యాగాలు వెలకట్ట లేనివని అన్నారు. ఉద్యమకారులెందరో తమ ప్రాణాలను సైతం రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారని కొనియాడారు. మన ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి ఫలాలను అందరికీ అందేలా చూడటమే ఈ ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు . కార్యక్రమంలో సంగెంమండల తసిల్దార్ రాజకుమార్ ,సంగెం ఎస్ ఐ నరేష్ ,మండల ఎంపీటీసీలు మెట్టిపల్లి మల్లయ్య,అడ్డగట్ల దుర్గారావు,గుగులోతు వీరమ్మ , కట్ల సుమలత నరేష్, చిదిరాల రజిత రాజు , బొమ్మ పావని,ఐబి ఏఈ సత్య సాయి, ఏపీఎం కిషన్, ఎంపీడీఓ ఆఫీస్ స్టాఫ్ , ఈజీఎస్ స్టాఫ్ , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి

**-నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు కి 14 టేబుల్స్**
**-ఉదయం 8 గంటల నుంచే ఓట్ల లెక్కింపు ప్రారంభం**
**-మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ హైస్కూల్ లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న**
**-జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ -తరంగాలు న్యూస్**

మే 13న జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ఓట్ల లెక్కింపుకు సర్వం సిద్ధం చేశామని ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేర్కొన్నారు ఈనెల 4న జరగనున్న కౌంటింగ్ ఏర్పాట్లలో బాగంగా ఆదివారం నాడు సోషల్ వెల్ఫేర్ హైస్కూల్ ను సందర్శించి ఏడు నియోజక వర్గాల కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు మీడియా సెంటర్



ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్,శానిటేషన్, త్రాగు నీటి సౌకర్యాలు తదితర ఏర్పాట్లను పరిశీలించారు నాలుగు జిల్లాల పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల ఓట్ల ఫలితాలు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కౌంటింగ్ ఏర్పాట్లలో 14 టేబుల్స్,130 రౌండ్ల వారీగా ఈవీఎంల ద్వారా ఓట్ల లెక్కింపు జరుగుతుందని కలెక్టర్ అన్నారు ఈ కౌంటింగ్ ప్రక్రియలో 440 మంది ఉన్నారు అందులో సూపర్వైజర్స్, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు,సపోర్టింగ్ సిబ్బంది కౌంటింగ్ ప్రక్రియ లో పాల్గొన నున్నారని అన్నారు. ఎన్నికల కోడ్ ననుసరించి 144 సెక్షము అమలు లోఉంటుందని,మూడు అంచెల భద్రత వ్యవస్థ నడుమ భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ ఏర్పాట్లను పకడ్బందీ గా నిర్వహించుటకు ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధం చేసిందని వారు అన్నారు. ఏజెంట్లు వారికి జారీ చేసిన పాసులు వెంట తీసుకొని రావాలి..ఫోన్లు డిపాజిట్ కేంద్రాల్లో అప్పగించాలి.. అన్నారు. ఈ కౌంటింగ్ ఏర్పాట్ల పరిశీలనలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పొ ,డేవిడ్ , ఆర్డీవో అలివేలు, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి సిపివో సుబ్బారావు, zp సిఇఒ నర్మద, ఏ డీ గ్రౌండ్ వాటర్ సురేష్, మరియు సంబంధిత అధికారులు, రెవెన్యూ యంత్రాంగం పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**

పర్వతగిరి మండల కేంద్రం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్.ఈ సందర్బంగ జాతియ జండ ఆవిష్కరించి భారత్ పెట్రోల్ పంప్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలి నిర్వహించారు.తధుపరి అమరవీరుల స్తూపం చిత్ర పటానికి పూలమాల మరియు పాలాభిషేకం చేసిన వాళ్ళు అర్పించరు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ లు,జడ్ పి కో ఆప్షన్ సభ్యులు,ప్యాక్స్ చైర్మన్ లు, డైరెక్టర్లు, జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు,వివిధ హోదాలో ఉన్నా మండల పార్టీ నాయకులు.యూత్ కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్లు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం

**-అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.**
**- ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.**
**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.**

**మహబూబాబాద్ /తరంగాలు న్యూస్**

జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు. ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బందికి జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శిక్షణ కేంద్రంలో సిటీసీ ప్రిన్సిపల్ /ఆడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, సిటీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్ జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. కార్యక్రమంలో ఆడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, ఆడిషనల్ డీసీపీ లాఆర్డర్ ప్రసాద్ రావు,ఏ ఏస్ పి అవినాష్, ఏసీపీలు రమణమూర్తి, వేంకటేశ్, రవి, మల్లయ్య, సాంబరాజు, నర్సయ్య సుశీల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో డుమ్మా కొట్టిన పంచాయతీ కార్యదర్శి






**దంతాలపల్లి / తరంగాలు న్యూస్**

తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అవతరణ దినోత్సవాన్ని రాష్ట్రమంతటా ప్రతి గ్రామపంచాయతీలో జాతీయ జెండాను ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరిపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగినది దంతాలపల్లి మండల కేంద్రంలో పంచాయతీ సెక్రటరీ జి లక్ష్మీకాంత్ ప్రభుత్వ ఆదేశాలను కూడా లెక్కచేయకుండా జెండా ఆవిష్కరణ వేడుకల్లో డుమ్మా కొట్టి పై అధికారులకు సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా కార్యక్రమానికి సంబంధించి తూతూ మంత్రంగా నిర్వహించడం జరిగినది కొత్త ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆవిర్భవ వేడుకలను నిర్లక్ష్యం చేయడం జరిగినది గ్రామ ప్రజల్లో ఉద్యమ కార్లలో నిరుత్సావ పరచడం జరిగినది ఈ వేడుకల్లో ఉద్దేశపూర్వకంగానే పంచాయతీ కార్యదర్శి హాజరు కాలేదు ప్రజల్లో కొత్త ప్రభుత్వాన్ని చులకన చేయాలని ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నాడు ఇలాంటి వైఖరి కలిగిన అధికారుల మీద తక్షణమే చర్య తీసుకోవాలని దంతాలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు పొన్నొటి బాలాజీ దంతాలపల్లి ఎంపిటిసి నెమ్మది యాకన్న,మాజీ సర్పంచ్ సుస్మిత రవీందర్ మాజీ ఉపసర్పంచ్ శిరీష వీరన్న, ఉద్యమకారులు ధర్మారపు వెంకన్న,కొమ్ము వాసు,దర్శనాల సాయి, సాధు బిక్షం రెడ్డి, కందగట్ల వెంకన్న, సోమవారపు నెహ్రూ తదితర నాయకులు ఉద్యమకారులు ప్రజలు పాల్గొన్నారు

## అమనగల్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో,



**తరంగాలు-ఆమనగల్లు**

ఈరోజు జూన్ 2 తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగు పెడుతున్న తెలంగాణకి అ వం ర వీ ర ు ల క ు తెలంగాణను సాధించిన ఎంతో మంది మేధావులకు నివాళులర్పించి తెలంగాణ ఫార్మేషన్ డే ఫ్లాగ్ హొస్టింగ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆబ్కారీ శాఖ సీఐ బద్యా నాథ్ చౌహాన్ ఎస్సై అరుణ్ కుమార్. కృష్ణ ప్రసాద్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్ శంకర్ కానిస్టేబుల్స్ నరసింహ .బాబు.సురేష్ .మణికంఠ రెడ్డి.ఆమని.సుష్మా తదితరులు పాల్గొన్నారు



తెలంగాణ భవన్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకలో పాల్గొన్న తలకొండపల్లి మండల బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో జంగయ్య,మహేష్ నేత,గురువయ్య, అనంత రాములు,కోల.అశోక్,బొంబాయి రాజు,శివ, సాయిబాబా తదితరులు పాల్గొన్నారులి...!!

## రాష్ట్ర అవతరణ ఉత్సవాలకు అరగంట కేటాయించలేరా?







-బి తూ.. తూ మంత్రంగా రాష్ట్రావతరణ వేడుకలు

-బి దశాబ్ది ఉత్సవాలకు ప్రాముఖ్యత ఇవ్వని ప్రభుత్వ కార్యాలయాలు

**పినపాక/తరంగాలు**

మా నీళ్లు, మా నిధులు , మా నియామకాలు మాకే కావాలంటూ తెలంగాణ ప్రజలందరూ ముక్తకంఠంతో నినదించి చేసిన పోరాటంలో ఎందరో తెలంగాణ బిడ్డలు అమరులైనారు. వారి పోరాట ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేటి జూన్ 2 నాటికి 10 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరపడానికి నడుం కట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రం అంతటా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. కానీ ఊరంతా ఒక వైపు.. మీ మందరం మరో వైపు అన్న చందంగా రాష్ట్రం అంతటా దశాబ్ది ఉత్సవాలు ఉత్సాహంగా జరుగుతుంటే పినపాక లో మాత్రం వచ్చామా.. పోయామా అన్న చందంగా జరిగాయి. కనీసం అమరులైన అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించాలన్న సోయి కూడా చదువుకున్న ప్రభుత్వాదికారులకు లేదా అని జనం ప్రశ్నిస్తున్నారు. ఒకటీ , రెండు కార్యాలయాలలో మాత్రమే సరిగ్గా నిర్వహించగా మిగతా కార్యాలయాలలో తూ ..తూ మంత్రంగానే జరిగాయి. ముఖ్యంగా మండల తహసీల్దార్ కార్యాలయంలో రాష్ట్రావతరణ వేడుకలకు అంతటి ప్రాధాన్యత ఇవ్వలేదని తెలుస్తుంది. ఉదయం తొమ్మిది గంటలకే తహసిల్దార్ కార్యాలయానికి తాళాలు వేసి ఉండటం విడ్డూరంగా ఉందని మండల ప్రజలు మండి పడుతున్నారు. తమ విధులను నిర్వర్తించడానికి సమయపాలనను పాటించని అధికారుల నుండి ఇటువంటి ఉత్సవాల నిర్వహణ ను ఆశించటం అధికమే అని ప్రజలు గుసగుస లాడుతున్నారు.

## తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సే

-అమరవీరుల త్యాగఫలితం ప్రత్యేక రాష్ట్రం

-బీఆర్ఎస్ హయంలో కలలు కలలుగానే మిగిలాయి

-కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నిటిని సాకారం చేస్తాం

-అవతరణ వేడుకల్లో రామసహాయం రఘురాం రెడ్డి, రాయల నాగేశ్వరరావు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం / కూసుమంచి**

తెలంగాణ ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్సేనని, ఆనాడు తెలంగాణ కోసం ఎంతోమంది అమరవీరులు ప్రాణత్యాగం చేసుకుంటూ ఉంటే చలించిపోయి ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసిన ఘనత సోనియాగాంధీకి దక్కుతుందని ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో రాయల నాగేశ్వరరావు తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఖమ్మంలో రఘురాం రెడ్డి, కూసుమంచిలో రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఒక్కంటే ఒక్క కల కూడా నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ హయంలో అన్ని వర్గాల వారి కలలు కలలుగానే మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం, జూన్ 4వ తేదీన కేంద్రంలో ఏర్పడబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో అవి సాకారం అవుతాయన్నారు. నీళ్ళ, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న ఈ తెలంగాణలో వాటన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసి చూపిస్తుందని స్పష్టం చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని ప్రతి ఒక్కరి కలను సాకారం చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వనిదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ సభ్యులు ధరావత్ రామ్మూర్తి నాయక్, కార్పొరేటర్లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, రఫీదా బేగం, నాయకులు ముస్తఫా, కొప్పెర ఉపేందర్, మందడపు తిరుమలరావు, కృష్ణమూర్తి, మియాభాయ్, కొంగర జ్యోతిర్మయి, కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్, మట్టె గురవయ్య, మాదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి, బజ్జూరి వెంకట్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, జూకూరి గోపాలరావు, బారి వీరభద్రం, ఇంటూరి పుల్లయ్య, చంద్రమోహన్, వెంకటరత్నం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, బోడా శ్రావణ్, తమ్మినేని నవీన్, ఏనుగు మహేష్, ఉత్తేజ్, స్వరూప, శ్రీ కళా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, తిరుపతమ్మ, వేములసీత, చంద్రు నాయక్, కానుగుల రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, తాళ్లూరి రాము, జిలానీ, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, తోట ప్రసాద్, రమాదేవి, ఎయిర్ టెల్ నరసింహారావు, ఎ.వి.నాగేశ్వరరావు, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

-జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలి

-గత ప్రభుత్వ తప్పిదాలే ఓటమికి కారణం

-టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆవిష్కరించారు ఆదివారం జరిగిన ఈ వేడుకలకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలలో కొన్నింటిని పరిష్కరించినప్పటికీ ప్రధాన సమస్య అయిన జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో అనేకమార్లు హామీలు ఇచ్చి, చివరకు బిఆర్ఎస్ ఆవిర్భావ ఖమ్మం సభలో నలుగురు ముఖ్యమంత్రులు, లక్షలాది మంది ప్రజల మధ్య నాటి ముఖ్యమంత్రి కేసిఆర్ నెల రోజుల్లో ఖమ్మం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని నాటి మంత్రులు పువ్వాడ, హరీష్ రావులుకలసి హామీ ఇచ్చి మోసం చేశారని,అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను అణచివేచి మోసగాళ్లకు పదవులు ఇచ్చారని ఆవేదన వ్యక్తంచేశారు. గత ప్రభుత్వ తప్పిదాలే నేటి ఓటమికి కారణమని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెలలు గడుస్తోందని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల జర్నలిస్టులు ఇండ్ల స్థలాల పరిష్కారంకోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని అందులో ముఖ్యంగా జర్నలిస్టులు, ఉద్యమ కారులు, నిరుద్యోగులు,విద్యార్థులు, ఉద్యోగులు,కార్మికులు, సకల సబ్బండ వర్గాలు ఐకమత్యంతో చేసిన పోరాట పటిమ మరువలేనిదన్నారు. అనంతరం టీయూడబ్ల్యూజే(టిజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్దకు ర్యాలీగా వెళ్లి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, పిన్నిసత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి మందుల ఉపేందర్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్,సీనియర్ మహిళా జర్నలిస్ట్ వంగూరి ఈశ్వరి,టివి9 న్యూస్ బ్యూరో యం యస్ చిన్ని, ఏంకే మీడియా బ్యూరో కల్లేపల్లి లింగయ్య,భారతి,తరంగాలు బ్యూరో బి.అప్పారావు, తిరుపతిరావు,వల్లూరి సంతోష్,ముత్యాల కోటేశ్వరరావు,ఉత్కంఠం శ్రీనివాస్, పానకాలరావు,బండి కుమార్,వెంకట కృష్ణారావు,ఖాసీం, అంతోటి శ్రీనివాస్, యాదగిరి,నాగేశ్వరరావు, జీవన్ రెడ్డి మందుల వెంకటేశ్వర్లు,గెంటెల కుమార్,వెంకటేశ్వర్లు, వెంకట్,వెంకటేష్,పులి శ్రీను,వెంపటి నాయుడు, రమేష్,వెంకట్ రెడ్డి, ఆంజనేయులు,శ్రీధర్, శివకృష్ణ,శ్రీనివాసరావు, శ్రీనివాస్,మురళి,సంపత్, మహేష్,ఉపేందర్, యాదగిరి,గుండు శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# 12 కోట్లు గోవిందాపురం పెద వాగులో గోవిందేనా?





**- నీటిలో బేస్ నిర్మాణం**
**- వర్క్ఆర్డర్ ఫార్మాట్ కాఫీ ఇచ్చుటకు నిరాకరణ**
**- నాణ్యతకు మంగళం**

పినపాక/తరంగాలు

దాదాపు 12,5 కోట్ల రూపాయల వ్యయంతో పినపాక - కరకగూడెం మండలాల సరిహద్దుల్లో గోవిందాపురం - బంగారుగూడెం నడుమ పెద్దవాగు పై చెక్ డ్యామ్ నిర్మాణానికి పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. వాగులో వృథాగా పోతున్న నీటిని నిల్వ చేసి భూగర్భజలాల పెరుగుదలతో పాటు వ్యవసాయరంగం అభివృద్ధికి చెక్ డ్యామ్ ఉపయోగపడేలా నిర్మాణం కొనసాగాలి. పెద్ద వాగుపై నిర్మిస్తున్న చెక్ డ్యామ్ పనుల్లో నాణ్యత లేమి కొట్టొచ్చినట్టుగా కనబడుతున్నది. అధికారుల పర్యవేక్షణ కొరవడిన కారణంగానే సంబంధిత కాంట్రాక్టర్ పనులను నాణ్యత గా చేయడం లేదని రైతులు చెబుతున్నారు.అడుగు భాగంలో మట్టి గట్టితనాన్ని బట్టి డ్యామ్ ను నిర్మించాల్సి ఉంటుంది. అలాకాక నిర్మిస్తే చెక్ డ్యామ్ కుంగిపోయి ముక్కలయ్యే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణంలో ఇవేమీ పట్టించుకోవడం లేదనేది చుట్టుపక్క పొలాల రైతుల ఆవేదన. పని కన్నా పైసలు ముఖ్యంగా భావించి ఎలాగో అలా పని పూర్తి చేసి చేతులు దులుపుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు నిర్మాణాన్ని చూసిన వారికి ఇట్టే అర్థం అవుతుంది. చెక్ డ్యామ్ నిర్మిస్తున్న ప్రదేశం నీటి నిలువకు అనుకూలమైన ప్రదేశం కాదని, దీని వలన మంచి కంటే రైతులకు చెడు మాత్రమే జరుగుతుందని ప్రజలలో చర్చ జరుగుతుంది. ఎక్కడో నిర్మాణం చేపట్టాల్సిన ఈ చెక్ డ్యామ్ ని కొంతమంది ధన దాహం కోసం ఇక్కడ నిర్మిస్తున్నట్లు సమాచారం.నాణ్యత లేమితో నిర్మించే ఇటువంటి చెక్ డ్యామ్ ల వల్ల కోట్ల రూపాయల ప్రజా ధనం వృథా అవుతుంది. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి చెక్ డ్యామ్ పనుల నాణ్యత పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. చెక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించిన వర్క్ ఆర్డర్ గాని అంచనా విలువకు సంబంధించిన విషయాలను అడిగితే సంభందిత అధికారులు సమాధానం ఇవ్వకుండా దాట వేస్తుండడంలో మర్మం ఏమిటన్నది నిర్మాణం అయితే, వరుణుడు వస్తే గాని తెలియదు.

# ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపాల్ పై హత్యాయత్నం

## -పరిస్థితి విషమం హైదరాబాద్ కు తరలింపు



తరంగాలు -పెబ్బేర్

వనపర్తి జిల్లా పెబ్బేర్ మున్సిపల్ పరిధిలోని మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రాజేందర్ గౌడ్ పై శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు హత్య యత్నానికి పాల్పడ్డారు. కోడేరు మండలం రాజాపురం గ్రామానికి చెందిన రాజేందర్ గౌడ్ పెబ్బేరులో గత కొన్ని సంవత్సరాలుగా మాంటిసోరి విద్యాసంస్థను నెలకొల్పి నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు మారణాయుధాలతో రాజేందర్ గౌడ్ ఇంటికి వచ్చి అతని పై దాడికి పాల్పడ్డారు. గొంతుపై నరకడంతో రాజేందర్ గౌడ్ తీవ్రంగా గాయపడ్డాడు.పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. హత్యాయత్నానికి గల కారణాలు తేలయరాలేదు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# 4 న ఎన్నికల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి

**-ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

ఖమ్మం లోకసభ సాధారణ ఎన్నికల ఓట్ల కౌంటింగ్ కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఖమ్మం లోకసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి రిటర్నింగ్ అధికారి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఖమ్మం లోకసభ నియోజకవర్గానికి సంబంధించి, అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ఓట్ల లెక్కింపు పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో చేపడుతున్నట్లు తెలిపారు. ఖమ్మం లోకసభ పరిధిలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నట్లు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు 7 కౌంటింగ్ హాళ్లు, పోస్టల్ బ్యాలెట్ల కొరకు ఒక హాల్, మొత్తం 8 కౌంటింగ్ హాళ్లు సిద్ధం చేశామన్నారు. ప్రతి హాల్లో 14 టేబుళ్లు ఏర్పాటుచేయగా, ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కౌంటింగ్ హాల్లో 18 టేబుళ్లు ఏర్పాటుచేశామన్నారు. ప్రతి టేబుల్ కి ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలిపారు. ఖమ్మం లోకసభ నియోజకవర్గంలో మొత్తం 16 లక్షల 31 వేల 39 మంది ఓటర్లు ఉండగా, 12 లక్షల 41 వేల 135 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారన్నారు. 10 వేల 687 పోస్టల్ బ్యాలెట్లు ఉండగా, ఆదివారం వరకు 430 ఇటిపిబిఎస్ ద్వారా ఓట్లు పోలయినట్లు ఆయన అన్నారు. కనిష్టంగా అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్



లో 184 పోలింగ్ కేంద్రాలుండగా, కౌంటింగ్ ప్రక్రియ 13 రౌండ్లలో, గరిష్టంగా సత్తుపల్లి, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు 290, 294 పోలింగ్ కేంద్రాలు వున్నందున 21 రౌండ్లలో కౌంటింగ్ పూర్తవనున్నట్లు ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు వివిప్యాట్ ల కౌంటింగ్ ర్యా%శీ%డంగా చేపట్టనున్నట్లు అన్నారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల మధ్య కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా కార్యాచరణ చేసినట్లు అన్నారు. ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. 600 మంది కౌంటింగ్ సిబ్బంది, 600 మంది సీలింగ్, సహాయక సిబ్బంది, 250 మంది పోలీసులు, మొత్తంగా 1500 మంది కౌంటింగ్ ప్రక్రియలో విధులు నిర్వర్తిస్తున్నట్లు ఆయన అన్నారు. అభ్యర్థులు 565 మంది కౌంటింగ్ ఏజెంట్లను ప్రతిపాదించినట్లు, వీరందరికి పాసులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, లిక్విడ్ పదార్థాలు కౌంటింగ్ హాల్లోకి అనుమతి లేదన్నారు. ఫలితాల వెల్లడి, సమాచారం వేగంగా చేరుటకు ఏర్పాట్లు చేశామన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎల్ఇడి లు ఏర్పాటుచేసి, ఫలితాలు ప్రదర్శించనున్నట్లు, అదేవిధంగా నగరంలోని క్రొత్త బస్టాండ్, పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, వైరా బస్ స్టేషన్, సత్తుపల్లి బస్ స్టేషన్ వద్ద ఎల్ఇడి తెరలు ఏర్పాటు చేసి, ఫలితాలు ఎప్పటికప్పుడు అందజేయనున్నట్లు ఆయన అన్నారు. ఎన్నికల సంఘం ఎన్కోర్ సాఫ్ట్ వేర్ ద్వారా ఫలితాలు ఎప్పటికప్పుడు వెబ్సైట్ లో చూడవచని ఆయన అన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద అంబులెన్స్, ప్రత్యేక వైద్య శిబిరం, ఫైర్ సేవలు అందుబాటులో ఉంచామన్నారు. కౌంటింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు, ఏజెంట్లు ఉదయం 6 గంటల వరకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ లను ఉదయం 5 గంటలకు పరిశీలకులు, అభ్యర్థులు, ప్రతినిధుల సమక్షంలో తెరవడం జరుగుతుందని తెలిపారు.సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటుచేశామన్నారు. ఏసీపీ, ప్రత్యేక బలగాలు కేటాయించామన్నారు. కౌంటింగ్ ప్రక్రియ తర్వాత వైరా, రూరల్, నగరంలో సమస్యాత్మక ప్రాంతాలు గుర్తించి, గొడవలు జరిగే ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో భద్రతా దళాలను మోహరిస్తామన్నారు. స్టాఫ్, ఏజెంట్లు, మీడియా కు ప్రవేశాలు, పార్కింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. మీడియా ప్రవేశానికి ప్రత్యేక గేట్ ఏర్పాటు చేశామన్నారు. మీడియా వారికి ఎన్నికల సంఘం చే జారిచేయబడిన అథారిటీ లెటర్స్ ఉన్నవారికి ప్రవేశం వుంటుందన్నారు. ప్రవేశం వద్ద ఫ్రిస్కింగ్ చేపడతామని, తనిఖీల అనంతరం అనుమతి ఉంటుందని, ఫోన్లు క్లోక్ రూం లో ఉంచాలన్నారు. పోస్ట్ కౌంటింగ్ గొడవలు జరిగితే, సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ తెలిపారు.

## వెల్దండ మండలంలోని బొల్లంపల్లి విద్యుత్. ఉపకేంద్రం. 33/ kv లో విద్యుత్ నిలిపివేత



తరంగాలు-వెల్దండ

సోమవారం ఉదయం:07:00 నుంచి12:00 గంటల వరకు కరెంటు ఉండదు, ఎ ఇ తెలిపారు. కాబట్టి వినియోగదారులు సహకరించగలరని మనవి. ఈ గ్రామాలకు కరెంటు ఉండదు. బొల్లంపల్లి,పోతేపల్లి,చెదురుపల్లి,ఈ ఫీడర్లకు సంబంధించిన గ్రామాలకు కరెంటు ఉండదు. కారణం లైన్ మరమ్మతులు చేయడం జరుగుతుంది.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



తరంగాలు-చింతల్


చింతల్ మెయిన్ రోడ్ లో ఆటో స్టాండ్ వద్ద కట్ట కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహరెడ్డి. ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి,బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా %యు% మోర్చా అధ్యక్షులు కట్ట కుమార్,బీజేపీ కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో-కన్వీనర్ శివాజీ రాజ్,వీరా రెడ్డి,నార్లకంటి దుర్గయ్య,బొమ్మిడాల లక్ష్మణ్,శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస్, వర్మ, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు

**-మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తెలంగాణ**
**-మలిదశ ఉద్యమకారుడు భూక్యా బాలు నాయక్**

మహబూబాబాద్ /తరంగాలు న్యూస్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ లోని స్థానిక జిల్లా కోర్టు సమీపంలో తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం దగ్గర తెలంగాణ అమరవీరులను స్మరించుకోని వారికి జోహార్లు తేలిపి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టి జిల్లా అధికార ప్రతినిధి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు భూక్యా బాలు నాయక్ వారు మట్లాడుతూ తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుపుకోవడం ఆనందంగా ఉందంటూ 1969 తొలి తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రం కోసం శంకర్ తొలి అమరుడైనాడు, దీనికి వెంటనే స్పందించి మంత్రి పదవికి రాజీనామా చేసిన తొలి కాంగ్రెస్ వ్యక్తి, ప్రత్యేక తెలంగాణ కాంగ్రెస్ సమితి ఏర్పాటు చేసిన వ్యక్తి కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ కోసం కొట్లాడింది కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ తెలంగాణ కోసం పార్లమెంటులో బిల్లు పెట్టేటప్పుడు పెప్పర్ స్ప్రేకు గురైన వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఇచ్చింది, తెలంగాణ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ .ఏ ఒక్కరి పోరాటం ఫలితంగా తెలంగాణ రాలేదు, తెలంగాణ కోసం పార్టీలకతీతంగా అందరం





ఐక్యమత్యంతో కొట్లాడి తెచ్చుకున్నాం తెలంగాణ రాష్ట్రాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ గారు రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ నష్టపోయిన కూడా వెనుకడుగు వేయకుండా ఆనాటి నుండి నేటి వరకు తెలంగాణ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్న తల్లి మహానియురాలు సోనియా గాంధీ ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తెలంగాణ పదేండ్ల పండుగ నవ శకానికి నాంది పలుకుతూ 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీ చరిత్ర గురించి వివరిస్తూ కాంగ్రెస్ కుటుంబ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు మంచి ప్రజా పాలనకు పునాది వేశారన్నారు కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఆరు నెలల్లోనే సుపరిపాలన అందిస్తున్నారని సంటిదవ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మున్సిపల్ కౌన్సిలర్లు భూక్యా శ్రీను నాయక్, బానోతు హరి నాయక్ , భూక్యా రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేందర్ నాయక్, రేషన్ డీలర్ అసోసియేషన్ జిల్లా ప్రచార కార్యదర్శి గుగులోతు వేణుగోపాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రుపురెడ్డి నవీన్ రెడ్డి, యక్.కె..భషీరుద్దీన్, వల్లభనేని యాదగిరి రావు తదితరులు మరియు తెలంగాణ ఉద్యమ కారులు పాల్గొన్నారు

# తెలుగులోకి రీ ఎంట్రీ ఇస్తున్న మీరా జాస్మిన్..



ఒకప్పుడు తెలుగు ప్రేక్షకులకు అభిమాన హీరోయిన్ మీరా జాస్మి. తెలుగులో అమ్మాయి బాగుంది, భద్ర, రారాజు, గుడుంబా శంకర్, గోరింటాకు వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించింది. పెళ్లి తర్వాత సినిమాలకు దూరమైన మీరా జాస్మిన్ ఇప్పుడు రీఎంట్రీ ఇస్తుంది 2014లో పెళ్లి చేసుకుని సినిమాలకు దూరమైంది. కానీ ఇప్పుడు భర్తతో విడిపోయింది. ఇప్పుడిప్పుడు మలయాళం సినిమాల్లో నటిస్తుంది. ఇటీవల మమ్ముట్టి సరసన ఓ ప్రాజెక్ట చేసిన మీరా జాస్మిన్ ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలోకి తిరిగి వస్తుంది. హీరో శ్రీవిష్ణు కొత్త ప్రాజెక్టుతో తెలుగు తెరపై మరోసారి సందడి చేయనుంది. ఇటీవల సామజవరగమన, ఏం భీమ్ బుష్ సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకున్న శ్రీవిష్ణు త్వరలోనే స్వాగ్ అనే సినిమాలో నటిస్తున్నాడు. డైరెక్టర్ హసిత్ గోలి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తుంది. ఇందులో మీరా జాస్మిన్ కీలకపాత్ర పోషిస్తుంది. తాజాగా ఈరోజు మీరా జాస్మిన్ ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్ అందులో మహారాణిలా తయారై కనిపిస్తుంది మీరా జాస్మిన్. ప్రస్తుతం ఈ పోస్టర్ వైరలవుతుండగా.. చాలా కాలం తర్వాత మరోసారి మీరాను తెలుగు సినిమాల్లో చూసి సంతోషిస్తున్నారు ఫ్యాన్స్. ఈ సినిమా తర్వాత తెలుగులో మరిన్ని చిత్రాల్లో నటించనున్నట్లు తెలుస్తోంది.




# వేదా పేతురాజ్ 'పరువు' ట్రైలర్ రిలీజ్

టాలీవుడ్ హీరోయిన్ నివేదా పేతురాజ్ కొన్ని రోజుల క్రితం పోలీసులతో గొడవపడినట్లు వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. అయితే తాజాగా దీని వెనక గల మిస్టరీ బయట పడింది. ఇదంతా కూడా తన కొత్త సినిమా కోసం చేసిన ప్రమోషన్ స్టంట్ అని తెలిసిపోయింది. నివేదా పేతురాజ్ తాజాగా నటిస్తున్న వెబ్ సిరీస్ 'పరువు' ఈ మూవీ ప్రమోషన్స్ కోసమే నివేదా ఇలా ప్రవర్తించినట్లు మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు ప్రీమియర్ తేదీని అనౌన్స్ చేశారు మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు ఇక పరువు ట్రైలర్‌ను గమనిస్తే.. నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య ప్రేమికులు. కులం వేరు కారణంగా ఇంట్లో ఒప్పుకోకపోవడంతో తెలీకుండా పారిపోతారు. ఈ క్రమంలోనే వారికి ఎదురైన సంఘటనలు ఏంటి అనేది సినిమా స్టోరీ. ఇక క్రైమ్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ సిరీస్‌లో నాగబాబు కీలక పాత్ర పోషిస్తుండగా.. గోల్డెన్ బాక్స్ ఎంటర్‌టైనమెంట్ బ్యానర్‌పై సుస్మిత కొణిదెల నిర్మిస్తుంది. ఈ సిరీస్‌కు సిద్దార్థ్ రా జ శే ఖ ర్ సంయక్తంగా

# ఆ సమస్యతో బాధపడుతున్న శ్రుతిహాసన్.. ఇప్పటికీ భరిస్తోందట..



విశ్వనాయకుడు కమల్ హాసన్ నటవారసురాలిగా సినీరంగ ప్రవేశం చేసి తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది హీరోయిన్ శ్రుతి హాసన్. కథానాయికగా, సింగర్ రాణిస్తూ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేస్తుంది. తెలుగు, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది ఇటీవల సలార్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం సలార్ 2లో నటించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొన్ని రోజులుగా శ్రుతిహాసన్ పర్సనల్ విషయాలు నెట్టింట వైరలవుతున్నాయి. తన ప్రియుడు శంతను హజారికాతో బ్రేకప్ అయ్యిందంటూ ప్రచారం నడుస్తుంది అయితే తన లవ్, బ్రేకప్ రూమర్స్ పై శ్రుతిహాసన్ స్పందించలేదు. కానీ తాజాగా ఈ బ్యూటీకి సంబంధించిన ఓ షాకింగ్ విషయం ఇప్పుడు నెట్టింట వైరలవుతుంది. అదెంటంటే.. చాలా కాలంగా శ్రుతిహాసన్ పీసీఓఎస్ సమస్యతో బాధపడుతుందట తనకు బ్యా పీరియడ్స్ సమస్య ఉందని.. మొదటి నుంచి ఈ సమస్యతో పోరాటం చేస్తున్నట్లు తెలిపింది. ఆ బాధను ఇప్పిటకీ భరిస్తూనే ఉన్నానని... బ్యాడ్ పీరియడ్ సమయంలో ఏ పని సరిగ్గా చేయలేకపోతున్నానని.. ఆ కారణంగా చాలా విషయాలను కోల్పోయానని తెలిపింది కోట్ల రూపాయల ఖర్చుతో చిత్రాలు చేస్తున్న తనకు పీరియడ్స్ సమస్య ఉంది.. షూటింగ్ తర్వాత పెట్టుకోండి అని చెప్పగలనా ? అంటూ ప్రశ్నించింది. చాలా మంది సార్ట్స్, భారీ బడ్జెట్ తో రూపొందితున్న సినిమాల్లో బాధను భరిస్తూ నటిస్తున్నానని.. సాంగ్స్ కోసం డాన్స్ చేస్తున్నట్లు తెలిపింది.

# రూటు మార్చిన చిట్టి..

## గ్లామర్ షోతో గాలం వేస్తున్న అందాల భామ

ఫరియా అబ్దుల్లా.. జాతిరత్నాలు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ పొడుగుకాళ్ల సుందరి. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో అమాయకంగా నటించి ప్రేక్షకులను మెప్పించింది ఫరియా అబ్దుల్లా. ఆతర్వాత ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. దాంతో కొన్ని సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిరల్ సినిమాలో ఓ చిన్న పాత్రలో కనిపించింది. అలాగే స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది. బంగార్రాజు సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో నాగార్జున, నాగ చైతన్యతో కలిసి స్టెప్పులేసింది ఈ బ్యూటీ. ఆతర్వాత తిరిగి హీరోయిన్ గా వరుసగా సినిమాలు చేసింది. రవితేజ సరసన రావణాసుర సినిమా చేసింది. కానీ ఈ సినిమా హిట్ అవ్వలేదు. రీసెంట్ గా అల్లరి నరేష్ కు జోడీగా ఆఒక్కటి అడక్కు అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా అంతగా ఆకట్టుకోలేకపోయింది. త్వరలోనే ఈ సినిమా ఓటీటీలోకి రానుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు గ్లామర్ గేట్లు ఎత్తేస్తుంది. సోషల్ మీడియాలో అందాలు ఆరబోస్తూ ఫోటో షూట్స్ చేస్తుంది. దర్శక నిర్మాతలను ఆకట్టుకునేలా అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేస్తుంది. ఈ అమ్మడి ఫోటోలు ఇప్పుడు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.



# శతమానంభవతి' కంటే పెద్దహిట్ అవుతుంది



శర్వానంద్ కథానాయకుడిగా రూపొందిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మనమే'. కృతిశెట్టి కథానాయిక. శ్రీరామ్ ఆదిత్య దర్శకుడు. పీపుల్ మీడియా పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన చిత్రం జూన్ 7న విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ని అగ్రహీరో రామ్‌చరణ్ చేతులమీదుగా మేకర్స్ విడుదల చేశారు. 'శతమానంభవతి'ని మించిన హిట్ 'మనమే' అవుతుందని శర్వానంద్ నమ్మకం వ్యక్తం చేశారు. థియేట్రికల్‌గా మోస్ట్ బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా ఇదని, నేటి యువతరం తమ తల్లిదండ్రులకు చూపించాల్సిన సినిమా 'మనమే' అని దర్శకుడు చెప్పారు. నటిగా తన జీవితంలో గుర్తుండిపోయే పాత్ర చేశానని కృతి శెట్టి ఆనందం వెలిబుచ్చింది. ఇంకా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కృతిప్రసాద్, అసోసియేట్ ప్రొడ్యూసర్ ఏడిద రాజా, సహనిర్మాత వివేక్ కూచిభోట్ల కూడా మాట్లాడారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**